GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్



## ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సంబురాలు

### - రేవంత్ కు అభినందనలు

**టీ మీడియా,ఆగస్టు 1, హైదరాబాద్ :**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును స్వాగతించి, తెలంగాణలో వెంటనే అమలు చేస్తామని ప్రకటించేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు, ఎమ్మెల్యేలు కృతజతలు తెలియజేశారు. శాసనసభలోని సీఎం కార్యాలయంలో స్వీట్లు తినిపించుకుని సంబురాలు జరుపుకొన్నారు. సీఎంను కలిసినవారిలో సీనియర్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మందుల సామేల్, కడియం శ్రీహరి, తోట లక్ష్మీకాంతరావు, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

సంపుటి : 6 | సంచిక : 340 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 02-08-2024 | పేజీలు : 3







## హృదయ విదారకంగా..

# వయనాడ్ విలయం

- వర్షం, వరదలు తగ్గుముఖం
- యుద్ధ ప్రాతిపదికన కృత్రిమ వంతెన నిర్మాణం
- అధిక జనాభా, గృహ సాంద్రత ప్రధాన కారణం
- విపత్తు అనంతరం ఐఎండి హెచ్చరిక

టీ మీడియా,ఆగస్టు 1,కేరళ:

వయనాడ్ విలయం.. హృదయ విదారకంగా మారింది.కళ్లు మూసి తెరిచేంతలో దారుణమైన ప్రకృతి బీభత్సం.. కళ్లముందే కొట్టుకుపోయిన వందలాది కుటుంబాలు.. నదిలో తేలుతున్న మృతదేహాలు.. ఎటు చూసినా హృదయ విదారక దృశ్యాలు. కేరళలో అంతులేని విషాదానికి ఇవి ఆనవాళ్లు. దేవభూమిగా పిలిచే గడ్డపై మరణమృదంగం మోగింది. ఏటా భారీ వర్షాలు మామూలే అయినా.. ఇలా కొండచరియలు విరిగిపడి వందలాదిమంది సజీవసమాధి కావడం.. కనీసం చివరి చూపుకైనా నోచుకోలేని పరిస్థితులు ఉండడం.. పగవాడికి కూడా రాకూడని పరిస్థితి ఇది. పశ్చిమకనుమల్లో జలప్రళయానికి అసలు కారణాలేమిటి?అర్ధరాత్రి వేళ ఆదమరిచి నిద్రపోతున్న వారి ఇళ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ దెబ్బకు ఆ ప్రాంతంలో ఉన్న ఇళ్లు నేలమట్టమవ్వడం.. వాటి కింద వందలాదిమంది ఇరుక్కుపోవడం.. ఎటూ కదలలేక.. ప్రాణాలు కాపాడుకోలేక మృతి చెందిన సంఘటనలు కన్నీరు పెట్టిస్తాయి. కేరళలో ఆ విలయం అర్ధరాత్రితో ఆగలేదు. తెల్లవారుజామున మళ్లీ మరోసారి బీభత్సం సృష్టించింది.

మిగతా 3లో..

## ధరణి ఔట్..

# కొత్త రేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్

-తెలంగాణ కేబినెట్ నిర్ణయం

**టీ మీడియా,ఆగస్టు 1హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న అంశాలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలపై మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్ తీసుకువస్తూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ అయ్యింది. సుమారు గంటన్నర పాటు తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్ లో అనేక కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఇందులో భాగంగా.. అసెంబ్లీలో ప్రవేశ టీ పెట్టాల్సిన పలు బిల్లులపై మంత్రివర్గం చర్చించింది.6 గ్యారంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు తెల్లరేషన్ కార్డునే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి విపరీత డిమాండ్ ఏర్పడింది.




అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్

మిగతా 3లో..

## ఉద్యోగ నియామకాల్లో

# ఎస్సీ వర్గీకరణ అమలు

### అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా,ఆగస్టు 1హైదరాబాద్ బ్యూరో :**


ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక ప్రకటన చేశారు. సుప్రీంకోర్టు ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందన్న రేవంత్ రెడ్డి.. ఎస్సీ వర్గీకరణపై తమ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించిందని తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందే తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని.. అందు కోసం అవసరమైతే ఆర్డినె న్స్,తీసుకొస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి. ప్రస్తుతం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణ అమలుచేస్తామని హామీ ఇచ్చారు.సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడాన్ని స్వాగతి స్తున్నామన్నారు మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎం రేవంత్ ఆరుగురు ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపి అడ్వకేట్‌ను నియమించి.. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు. తీర్పు సమన్యాయం, సమ ధర్మం అని.. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే పోరాటం జరిగిందన్నారు. ఈ విషయం తమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్నామన్నారు.ఈ తీర్పు ఒక వర్గానికి వ్యతిరేకం కాదన్నారు.

# ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ సబబే : సుప్రీం తీర్పు

### ఫలించిన మంద ముప్పై ఏండ్ల పోరాటం

### గత ధర్మాసనం తీర్పు తోసివేత

**టీ మీడియా, ఆగస్టు 1, న్యూఢిల్లీ:** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం రిజర్వేషన్ కోటాను రాష్ట్రాలు విభజించవచ్చని గురువారం కీలక తీర్పునిచ్చింది. ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనంలో జస్టిస్ బేలా త్రివేది మాత్రమే విభేదించగా మిగిలిన ఆరుగురు ఉపవర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల్లో ఉప కులాలను 'హెూమోజీనస్ క్లాస్' (ఒకే సమూహంగా భావించలేమని) కాదని, వారి జనాభా గణాంకాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల వంటి డేటా ఆధారంగా రాష్ట్రాలు వర్గీకరించవచ్చని జస్టిస్ చంద్రచూడ్ తన తీర్పులో పేర్కొన్నారు.కేసు ఒకటి.. ఆరు తీర్పులు, నిర్ణయమూ ఒకటే జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ బీఆర్ గవై, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ సతీశ్ చంద్ర మిశ్రా సభ్యులుగా ఉన్నారు. వీరు ఈ కేసులో ఆరు తీర్పులను విడివిడిగా ఇచ్చారు. ఉప వర్గీకరణకు అనుకూలంగా జస్టిస్ మిశ్రాకు, తనకు



మిగతా 3లో..

# కృష్ణానదికి జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు

### భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దర్శనం



**టీ మీడియా, ఆగస్టు 1, శ్రీశైలం/నంద్యాల జిల్లా :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైల క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనానంతరం ఉదయం 12-30 గంటలకు శ్రీశైలం ప్రాజెక్టు చేరుకొని రాయలసీమ నీటిపారుదలకు సంబంధించి అన్ని ప్రాజెక్టులకు ముఖ చిత్ర మ్యాప్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలించారు. శ్రీశైలం డ్యామ్ ఎస్ఈ శ్రీరామచంద్ర మూర్తి సాగునీటి ప్రాజెక్టుల వివరాలను సీఎంకు నివేదించారు.శ్రీశైలం ప్రాజెక్టు పరిశీలన అనంతరం కృష్ణానదికి జలహారతినిచ్చి కృష్ణమ్మకు చీరే సారే నీటిలో వదిలి వాయనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, డిఐజీ కే ప్రవీణ్ కుమార్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆలయ ఈఓ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

**భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దర్శనం**

ద్వాదశాలలో రెండవ జ్యోతిర్లింగం%ౌ% ఆరవ అష్టాదశ శక్తిపీఠం%ౌ% ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం గురువారం ఉదయం 11.10 గంటలకు భ్రమరాంబిక, మల్లికార్జున స్వామివార్లను ముఖ్యమంత్రి

మిగతా 3లో..

# ప్రతి ఎకరాకూ సాగునీళ్లిస్తాం. పంటలు బాగా పండిద్దాం

- సంపద సృష్టిద్దాం.. పేదలకు పంచుతాం
- కృష్ణానదికి జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు

**టీ మీడియా, ఆగస్టు 1, కర్నూలు బ్యూరో :**

సంపద సృష్టించటం తెలుసు, పేదలకు పంచటం తెలుసు అందుకే.. ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం, పేదరికం లేని రాష్ట్రంగా మార్చటానికి కంకణ బద్ధులయ్యాం, ఒక సారి అవకాశం అడిగితే అడవి పందులకు అవకాశం ఇచ్చారు, అడవి పందులు తిన్నంత తిని, మొత్తం ధ్వంసం చేస్తాయి, అదే జరిగింది, అభివృద్ధి , సంక్షేమం ధ్యేయంతో వస్తే .. ఖజానాలో ఒక్క పైసా లేదు, సర్వనాశనం చేశారు, కానీ కేంద్రం సహకారంతో నిలదొక్కుకుంటున్నాం, అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో గురువారం కృష్ణానదికి జలహారతి పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచి రోజులు వచ్చాయి. అన్నీ మంచిరోజులు కావాలని ఆకాంక్షిస్తున్నా. మల్లిఖార్జున స్వామి దర్శనం చేసుకున్నాను. ఆ తరువాత మీదర్శనమూ చేసుకున్నాను, మీ ఉత్సాహం చూస్తుంటే కృష్ణమ్మ పరవళ్లను మించిపోయింది, గడచిన 20 ఏళ్లల్లో మళ్లీ జూలై నెలలో శ్రీశైలం నిండింది. కృష్ణమ్మ పారుతోంది. రాయలసీమలో కరువు లేకుండా చేయటయే మన దృక్పథం అని చంద్రబాబు అన్నారు.



### ఇదే ఎన్టీఆర్ కల..

ప్రతి జలాశయంలోకి నీరు ఇచ్చి సంపద సృష్టించే పనులెన్నో ఉన్నాయి. ఇది ఎన్టీఆర్ కల. కృష్ణాజాలలను, మిగులు జలాలు వాడుకోవాలని చెప్పింది నందమూరు తారకరామారావు, తెలుగు గంగ ప్రాజెక్టు నుంచి రాయలసీమకు నీళ్ల ఇచ్చిన తరువాతే తమిళనాడు కు ఇవ్వాలని పట్టుబట్టారు అని సీఎం వివరించారు. హంద్రీనీవా, నగరి ప్రాజెక్టులు పూర్తి చేశాను. నేను రాయసీమ బిడ్డను, ఈ ఎన్నికల్లో మీ ఉత్సాహం చూశాను. రాజకీయాలకు పనిరాని వ్యక్తికి ఏడు సీట్లు ఇచ్చారంటే. .ఎక్కడో లోపం ఉంది. అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాయలసీమ రైతుల కోసం రూ. 69000 వేల కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేస్తే, ఆయన , ఆయన పేరు చెప్పను, మీ ఇష్టం వచ్చిన పేరు పెట్టుకోండి, ఆయన పాలనలో రూ. 19000 కోట్లు ఇచ్చారు. టీడీపీ హయాంలో అయిదేళ్ల బడ్జెట్ 7లక్షల కోట్లు కాగ.. గడచిన అయిదేళ్ల బడ్జెట్ 12 లక్షల కోట్లు అయితే, రాయలసీమ ప్రాజెక్టులకు రూ, 4400 కోట్లు ఖర్చు చేశారు. టీడీపీ ప్రభుత్వం ఏడాదికి రూ. 13600 కోట్లు ఖర్చు చేసింది.

### రైతులపై మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం..

ఇదీ రైతాంగంపై అది చిత్త శుద్ధి అని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా రూ. 5520 ఖర్చు చేస్తే ఆయన ముష్టి రూ. 515 కోట్లు ఇచ్చారు. గాలేరు నగరి సుజల స్రవంతికి మేము రూ. 2056 ఇస్తే, కేవలం రూ. 448 ఇచ్చారని చంద్రబాబు అన్నారు. రాయలసీమకు మిగులు జలాల కోసం పోరాడింది తెలుగుదేశం పార్టీ అన్నారు. ఏ పార్టీ వల్ల ఏం జరిగింది అనే గుర్తించాలన్నారు. గత అయిదేళ్లల్లో జనం ముఖంలో నవ్వు లేదు. నవ్వితే కోట్టే నాయకుడు, ఏడిస్తే కొట్టించే నాయకుడుతో అల్లాడిపోయారని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం భయం లేదు.స్వేచ్ఛ లేదు. ఈ పరిస్థితికి ప్రజాస్వామ్యం. కాపాడింది జనసేన, బీజేపీ అని చంద్రబాబు అన్నారు. ఆరోజే చెప్పాం. సునామీ తప్పదన్నాం. జనం చిత్తుచిత్తుగా ఓడించారు. ఎన్నో హామీలు ఇచ్చా. ఖజానాలో ఏమీ లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.



### సంపద సృష్టిద్దాం.. పేదలకు పంచుతాం..

సంపద సృష్టించటం తెలుసు. పేదలకు పంచటం తెలుసు. దాచుకోవటం దాచుకోవటం విధ్వంసం చేయటం ఈ పాలనకు ప్రజలే సాక్ష్యం ఇక అభివృద్ధి, సంక్షేమం, ఆదాయం పెంచి పేదోళ్లకు పంచటం తన ధ్యేయం అన్నారు. మంచి వర్షాలు పడితే ఐదేళ్లు కరువు లేకుండా చేయాలన్నదే లక్ష్యం. ఆ నీరు పొదుపు గా వాడి ఆదాయం పెంచటంలో మీరు అనుసంధానం కావాలి ప్రజలను కోరారు,. ఈ ఏడాది చూస్తే శ్రీశైలం, నాగార్జునా, పులిచింతల నిండుతుంది. కరవు లేకుండా ప్రణాళిక తయారు చేస్తా.. పంటలు పండిద్దాం. బంగారు పంటలు పండిద్దాం అన్నారు. ప్రతి ఎకరాకు నీరు ఇచ్చి రతనాల సీమగా మారుస్తాం. పండ్ల తోటలు ఇండస్ట్రీ, మౌలిక సదుపాయాలు.. కరెంటు, రోడ్లు.. ఎండతో గాలితో కరెంటు ఉత్పత్తి చేస్తాం. భారీ ఇండస్ట్రీ తీసుకు వద్దాం అన్నారు. నీరే.. సంపద సృష్టిస్తుంది. సంపదతో ఆదాయం లభిస్తుంది. అభివృద్ధి, సంక్షేమం , ఉద్యోగాలు వస్తాయి, అని చంద్రబాబు వివరించారు.

కాగా, ఆ తర్వాత శ్రీశైలం ప్రాజెక్టు చేరుకొని రాయలసీమ నీటిపారుదలకు సంబంధించి అన్ని ప్రాజెక్టులకు ముఖచిత్ర మ్యాప్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలించారు. ఏపీ జెన్ కో కుడి గట్టు జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. శ్రీశైలం డ్యాం ఎస్ఈ శ్రీ రామచంద్ర మూర్తి సాగునీటి ప్రాజెక్టుల వివరాలను సీఎంకు నివేదించారు.అంతకుముందు ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, గొట్టిపాటి రవికుమార్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం సున్నిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రజా వేదికలో పాల్గొని స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను చంద్రబాబు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, డిఐజీ కే ప్రవీణ్ కుమార్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆలయ ఈఓ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

---

# న్యాయం కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

- సంఘం ఆధ్వర్యంలో గరవవరంలో రాస్తారోకో

**టీ మీడియా,ఆగస్టు 1, కొయ్యలగూడెం (ఏలూరు) :**

ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేసి రైతులను మోసగించిన దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గవరవరంలో అన్నదాతలు రోడ్డెక్కారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలో భాగంగా 3వ రోజు కొయ్యలగూడెం- నల్లజర్ల రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ధాన్యం, మొక్కజొన్న పంటలను దళారులు కొనుగోలు చేసి మూడు నెలలు దాటిపోతున్నా సొమ్ములు చెల్లించలేదన్నారు. పోలవరం మండలంలో 137 మంది రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను గుటాలకు దళారి సూరిబాబు మరొక దళారికి ఆ దళారీ మరొక దళారికి పంట మార్పిడి చేసుకుని రైతులకు దాదాపు రూ 2కోట్ల 25 లక్షలు డబ్బులు చెల్లించకుండా మోసగించడం దారుణమన్నారు. పంట పెట్టుబడి కోసం భార్యల మెడలో పుస్తెలు తాకట్టు పెట్టి ఎంతగానో కష్టపడి పంట పండిస్తే రైతుల కష్టం దళారుల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులను మోసగించిన దళారులపై చీటింగ్, క్రిమినల్ కేసులు బనాయించి అరెస్టులు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు అమ్మిన ధాన్యం, మొక్కజొన్న పంటల సొమ్మును రైతులు చెల్లించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.రైతు తను బ్రతకడానికి, బ్రతికించడానికి వ్యవసాయాన్ని నమ్ముకుంటే ప్రభుత్వాలు నేరుగా పంటలు కొనకుండా దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు.ప్రతి చోటా రైతు ను ఏదో రకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. దళారులను శిక్షించి రైతులకు సొమ్ములు ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. రైతు పండించిన పంటలో 60 శాతం మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వం నిబంధన పెట్టిందని, మిగిలిన పంటలో ప్రైవేట్ మార్కెట్ లో అమ్ముకోవాలని చెప్పిందన్నారు. ప్రైవేట్ మార్కెట్ వ్యవస్థ పై నిఘా లేని ఫలితంగా రైతులు నష్టపోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం సక్రమంగా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మోసపోయిన రైతులకు న్యాయం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలవరం మండలం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి శుక్ల భోయిన రాంబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బోద్దు రాంబాబు, తెలుగుదేశం నాయకులు యలమంచిలి ప్రసాద్, దుగ్గిరాల విజయభాస్కర్ రైతుల పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు కర్రిబండి ప్రభాకరరావు, మాదేపల్లి హరిబాబు,వి.చిట్టిబాబు, ఆకుల రాజా, పి.రవి చంద్రుడు, కె. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# జయరాములు అతిథి గృహాన్ని పునరుద్ధరించాలి

- పంచాయతీరాజ్ ఎస్.ఈ కి , కలెక్టర్ కి అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :**

పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ (ఆఫీస్) దగ్గర ఆ శాఖ ఎస్. ఈ తో మాట్లాడి అందుబాటులో ఉన్న వారికి వినతిపత్రం ఇచ్చి పలు డిమాండ్లు పెట్టడం జరిగింది. ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి తాలూకా ఉన్నప్పుడు స్వర్గీయ శ్రీశైలుల జయరాములు స్వార్కర్యం నిర్మించిన పంచాయతీ రాజ్ అతిథి గృహాన్ని వనపర్తి జిల్లా అయిన తర్వాత ఆఫీసుకు కొంతకాలం కలెక్టర్ నివాస భవనాన్నికి కేటాయించడం జరిగింది. అప్పటి ప్రజాప్రతినిధులు కలెక్టర్ బంగ్లా కట్టిన తర్వాత మళ్లీ అతి గృహానికి కేటాయించడం జరుగుతుందని చెప్పడంతో ప్రజలు ఓకే చెప్పారు. కానీ కలెక్టర్ ఇక్కడి నుండి ఖాళీ చేసిన వెంటనే అతిథి గృహానికి కేటాయించకుండా పంచాయతీరాజ్ ఎస్. ఈ ఆఫీసుగా దీన్ని మార్చడం జరిగింది. ఒక బీసీ ఎమ్మెల్యే పేరు మీద కట్టిన ఈ భవనాన్ని ఆయన పేరు మీదనే ఉంచకుండా కుట్రతో ఆయన పేరును చెరిపివేశారని దీనిపై పలు సార్లు ఐక్యవేదిక ఆక్షేపించిందని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన జయ రాములు అతిథి గృహాన్ని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని దానికి కారణం అందరూ అగ్రవర్ణాల నాయకులే ఉండటం వల్ల వారికి కొందరు భజన చేస్తూ పాట పాడుతూ చరిత్రను రూపు మార్చాలని చూస్తున్నారని, ప్రజల వ్యక్తుల పై కోపం ఉండదని , వ్యవస్థలో చేసే అవినీతి అక్రమాలపైనే కోపం ఉంటుందని కనుక ప్రజల ఆగ్రహానికి గురికాకూడదని, పరోక్షంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, నాయకులు గొనికాడి యాదయ్య, బొద్దుపల్లి సతీష్, శివకుమార్, రాములు, రమేష్ పాల్గొన్నారు.



---

## ఆసుపత్రికి కెళ్ళి పింఛన్లు అందజేసిన ఎనర్జీ అసిస్టెంట్లు

**టీ మీడియా, ఆగస్టు 01, మహనంది:**

మహనంది మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకమును నంచే తెరపా నాయకులు,సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. గురువారం మహనంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన లబ్ధిదారులైన, చింతల కేశాలు, షేక్ ఖాతీజాబీ కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని ఎనర్జీ అసిస్టెంట్ బాల ఆంజనేయులు, ప్రభాకర్ పాలిశెట్టి వెళ్లి పింఛన్లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా తమ కోసం వచ్చి పింఛన్లు అందించిన, ఎనర్జీ అసిస్టెంట్లను అభినందనలు తెలియజేశారు.



## నీట్‌లో మెడిసిన్ సీటు సాధించడం అభినందనీయం

- ప్రణతి సింధేను సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు1, వనపర్తి బ్యూరో :**

సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థిని నీట్ పరీక్షలో 544 మార్కులతో ప్రతిభ కనబరిచి మెడిసిన్ లో సీటు సాధించడం అభినందనీయమని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు . గురువారం నీట్ ద్వారా మెడిసిన్ లో సీటు సాధించిన వనపర్తి (జిల్లా %ం% మండలం) అప్పాయి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు డి. మాధవరావు , సుధాజ్యోతి దంపతుల కూతురు ప్రణతి సింధేను మాజీ మంత్రి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువును కష్టంగా భావించకుండా ఇష్టంతో చదివితే లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చని అన్నారు. పిల్లల అభిరుచికి తగిన విధ్యను కొనసాగించడానికి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మెడిసిన్ అభ్యసించడంతో రాణించాలని, వైద్య వృత్తిలో ప్రవేశించి పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వి. నర్సింహారెడ్డి, ఎండి.మునీరొద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ , నందిమళ్ల అశోక్ , నాగర్ కర్నూలు జిల్లా విద్యా విభాగం అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్, సూర్య వంశం గిరి, జోహెబ్, చిట్యాల రాము, మంద రాము, రామస్వామి, నాగవరం రవి, తోట శ్రీను , వజ్జల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ సస్పెన్షన్

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :**



జిల్లా మునపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ బి .కిషోర్ కుమార్ రెడ్డి పిసి 2615 తేది 23/07/24 నుండి 25/07/24 వరకు సీఎల్ పై సెలవులో ఉన్నాడు. తేదీ 24 తేదీన సదరు కానిస్టేబుల్ వనపర్తిలో కాలేశ్వరం గ్రామము పదర మండలానికి వెళ్లి తిరిగి వనపర్తి వస్తుండగా పదరా పోలీస్ స్టేషన్ ముందు హెడ్ కానిస్టేబుల్ బాలు నాయక్ , పిఎస్ సిబ్బంది ఎస్సై అందరు కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా కారులో ప్రయాణిస్తున్న కిషోర్ కుమార్ రాగా అట్టి కారును ఆపి తన యొక్క లైసెన్స్ కారు ఇన్సూరెన్స్ చూపించమని తనిఖీ చేయమన్న పోలీసుల అడగగా కారులో ఉన్న కానిస్టేబుల్ కిషోర్ కుమార్ రెడ్డి తాగిన మైకంలో హెడ్ కానిస్టేబుల్ ను తిట్టి, కొట్టి డ్యూటీకి ఆటంకం పరిచినందున సదరు కానిస్టేబుల్ కిషోర్ కుమార్ రెడ్డి పై నాగర్ కర్నూల్ జిల్లా పదర పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 43 / 2024 అండర్ సెక్షన్ 132, 121 ( 1), 352 బిఎన్ఎస్ ఆక్ట్ ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నమోదు కాబడినది. అట్టి కానిస్టేబులు అదే రోజు రిమాండ్ చేసి జైలుకు పంపినందున సిసిఎ%ం% ప్రకారము విచారణ అనంతరము కానిస్టేబుల్ ను విధులనుండి సస్పెండ్ చేయడం జరిగినదని జిల్లా ఎస్పీ తెలిపారు.

## పలువురిని సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :**

ఇటీవల రిటైర్డ్ అయిన వెంకటే రెడ్డి ఉపాధ్యాయ దంపతులను, రవికుమార్ దంపతులను మరియు ఆర్.టి.సి లో పదవి విరమణ చేసిన గుద్దారెడ్డి దంపతులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించడం జరిగింది. అచ్యుతాపురం గ్రామానికి చెందిన రిటైర్డు ఏఎస్సై శాంతన్న కి రోడ్డు ప్రమాదం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టి యాదవ్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కో ఆప్షన్ ఇమామ్ యుగంధర్ రెడ్డి ,చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు, వంశీ ,హలీం ,వంశీ,నాగరాజు ,రవి ,రాహుల్ ,ఆశన్న నాయుడు ,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు స్వాగతం

- మందకృష్ణ మాదిగ కు అభినందనలు
- బ్రాహ్మణ వృత్తి దారులు కు రిజర్వేషన్ లు వర్తింప చేయాలి
- అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్ ) నెట్వర్క్

**టీ మీడియా, ఆగస్టు 1,హైదరాబాద్ :**




మూడు దశాబ్ద ల మందకృష్ణ మాదిగ నాయకత్వం లో జరిగిన ఎస్సి వర్గీకరణ పోరాటం ఫలితం సుప్రీం కోర్టు తీర్పు రూపం లో వచ్చింది అని అఖిలభారత బ్రాహ్మణ (సర్వీస్ )నెట్ వర్క్ స్వాగతిస్తోంది అని కన్వీనర్ ఎస్ మురళీ కృష్ణ అన్నారు. ఫలితాలు వచ్చే వరకు పోరాటం అనేది కోసం సాగించిన నాయకుని లక్షణం అని మందకృష్ణ నిరూపణ చేశారు అన్నారు.బ్రాహ్మణ వృత్తి దారుల కుటుంబీ కులు అనేక మంది నేడు ఆర్థికంగా చితికి పోయి,వేరే పని చేత కాక, మధ్యాహ్నం లేక ఇబ్బంది పడుతున్న రు అన్నారు.బ్రాహ్మణ వృత్తి ని మాత్రమే నమ్ము కొన్న జీవులు పరిస్థితి చెప్పనవసరం లేదు అని,దళిత ల ఏవిధంగా వివక్ష ఎదుర్కొన్నారు,ఎదుర్కొంటున్నారు అదే స్థితి బ్రాహ్మణ లకు ఉంది అన్నారు.మా తాత లు కొంతమంది తప్పులు చేస్తే మాకు కూడా శిక్ష వేస్తున్నారు అన్నారు.మెజారిటీ బ్రాహ్మణ లు మఠ,కులము లాంటి ఉన్నారు లు వ్యతిరేకం అని అన్నారు.ఈ పరిస్థితి లో బ్రాహ్మణ లకు కూడా విద్య, ఉద్యోగాలు,ఉపాధి లో రిజర్వేషన్ లు కల్పించాలి,దేవాలయ ల్లో,ఇతర చోట్ల ఉన్న వంశ పారం పర్య బ్రాహ్మణ వృత్తి విధానం రద్దు చేసి, అందరి లాగే కారుణ్య నియామ కాలు మాత్రమే చేపట్టాలి అని మురళీ కృష్ణ కోరారు.

# అహంకారంతో మాట్లాడితే అంతం కాక తప్పదు

- సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

**టీ మీడియా, ఆగస్టు1, వనపర్తి బ్యూరో :**


సీనియర్ శాసన సభ్యులు మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి కి సి.ఎం. రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. రేవంత్ రెడ్డిది ఉన్మాద భాష, ముఖ్యమంత్రి పదవికి కళంకం.ముఖ్యమంత్రి పదవి హుందాతనాన్ని కాపాడాలి.ప్రతిపక్షాలను గౌరవించాలి. మీ పుట్టినిల్లు బి.ఆర్.ఎస్ మరవద్దు అని హితవు.అహంకారంతో మాట్లాడితే అంతం కాక తప్పదు అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి, మాజీ మంత్రి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి,సీనియర్ శాసన సభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి గారిని అసెంబ్లీ సాక్షిగా అక్కలను నమ్ముకుంటే మునుగుతారు,జూబ్లీ బస్ స్టాండ్ అవుతుందని అవమానించిన సి.ఎం.రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని గౌరవ నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాక రైతులు,నిరుద్యోగులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు,ఆటో యూనియన్ కార్మికులు ఒకవైపు ఆందోళనలు చేస్తుంటే వారి దృష్టి మరాల్చడానికి సంబంధం లేకుండా రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. క్షుద్రరాజకీయాల్లో శరణ్యంగా ఉన్న రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి ముగిసిపోవడం ఖాయమని అన్నారు. బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే ల ఇండ్లులకు వెళ్లి బెదిరారాలు ఆదుతున్న రేవంత్ రెడ్డికి బి.ఆర్.ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. గతములో చట్టబద్ధంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను విలీనం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే అని అన్నారు.హోటల్ సేల్ గా రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. రాజకీయాలలో ఓటమి గెలుపులు సహజమని అహంకారం పనికిరాదని 2018ఎన్నికలలో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాను అన్న మాటకు మీరు కట్టుబడి ఉన్నారా అని ప్రశ్నించారు.పాలన శూన్యం చేసి హామీలు అటకెక్కించి కాలయాపన చేస్తూ నమ్మిన ప్రజలను మోసం చేశారని అన్నారు.కాబట్టి వెంటనే సబిత ఇంద్రారెడ్డి తో పాటు రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణలు చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గట్టు యాదవ్,బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్,మాణిక్యం,విజయ్ కుమార్ నందిమల్ల అశోక్,కౌన్సిలర్ కంచె.రవి,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,సూర్యవంశం.గిరి, జోహెబ్,చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.



# అర్హత ఉన్న ప్రతి రైతుకు రైతు భీమా చేయించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఆగస్టు 1, వనపర్తి బ్యూరో :**



కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ శాఖ అధికారులతో గురువారం మధ్యాహ్నం క్రాప్ బుకింగ్, రైతు భీమా పై సమీక్ష నిర్వహించారు. క్రాప్ బుకింగ్ ఆప్ లో కూర్చొని కాదు గ్రామాలలో ఒక చోట కూర్చొని చేయవద్దని, ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పొలం వద్ద వెళ్లి రైతు తో మాట్లాడి వారి పాస్ బుక్ ఆధారంగా క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అలా కాకుండా ఎక్కడో కూర్చొని క్రాప్ బుకింగ్ చేసినట్లు తెలిస్తే మాత్రం చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఏ ఒక్క రైతు నా పొలం వద్దకు రాలేదు, నాతో మాట్లాడలేదు అని ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా క్రాప్ బుకింగ్ పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్రాప్ బుకింగ్ పక్కాగా పూర్తి చేస్తేనే ఎరువులు సరఫరా కావచ్చు, పంట కొనుగోళ్లు చేసేటప్పుడు సమస్యలు లేకుండా చేసుకోవచ్చన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతు కు రైతు భీమా చేయించాలని, జిల్లాలో ఏ ఒక్క రైతు కు రైతు భీమా లేకుండా ఉండకూడదన్నారు. ఈ విషయంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బాధ్యత తీసుకొని పని చేయాలని ఆదేశించారు. భీమా చేయని రైతులకు నోటీసులు పంపాలని జిల్లాలో వంద శాతం రైతు భీమా చేసే వారిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మండలాల వారీగా ఎరువుల నిల్వల పై ఆరా తీశారు. ఎక్కడైనా తక్కువగా ఉంటే వెంటనే ఇండెంట్ పెట్టాలని సూచించారు. రుణమాఫీ అందని ఫిర్యాదులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు అకౌంట్ నెంబరు లో సున్నా ఉన్న ఖాతాలు, బ్యాంక్ అకౌంట్ పేరులో ఉన్న చిన్న మార్పు వంటి సమస్యలను త్వరగా పరిష్కరించేలా కృషిచేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, ఏ.డి. ఏ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన తాహసిల్దార్

- పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 1, చిన్నంబావి:**



చిన్నంబావి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, చెక్కులను తహసిల్దార్ ఎండి ఇక్బాల్, ఆధ్వర్యం లో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో తాహసిల్దార్ ఎండి ఇక్బాల్, తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, కొల్లాపూర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, మండల సీనియర్ నాయకులు బీచ్పల్లి యాదవ్, లు పాల్గొని వివిధ గ్రామాల కు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్టూర్ గ్రామ మాజీ సర్పంచ్ పల్లె మధు, వివిధ గ్రామాల కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుధాకర్ నాయుడు, మండల యువ నాయకులు తేజా రెడ్డి, గంగారి శ్రీనివాసులు, వడ్డేమాన్ బిచ్చన్న, భోగం రమేష్ నాయుడు, పల్లె ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలకు పోషక ఆహారం అందించాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ ,ఎంపీడీవో

**టీ మీడియా, ఆగస్టు 1 ,చిన్నంబావి:**



చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అనియా, ఎంపీడీవో రమణ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అనియా, మాట్లాడుతూ మండలంలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఆగస్టు 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, బిడ్డ పుట్టిన తర్వాత అర గంట లోపల తల్లిపాలే ఇవ్వాలని తెలియజేశారు. అన్నారు. బిడ్డ పుట్టిన 7 నెలల తర్వాత నుండి 24 నెలల వరకు తల్లి పాల తో పాటు అదనపు పోషక ఆహారం, ఆకుకూరలు, పాలు, బాలామృతం, పండ్లు, గుడ్డు,వివిధ పోషకాలు వుండే ఆహారం, ఇవ్వాలని దీని తో పాటు ఇంటి పరిశుభ్రత,ఎంతో అవసరం అని బాలింతలకు వివరించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రమణారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనియా, ఎంపీఓ శ్రీనివాసులు, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, గర్భవతులు, బాలింతలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కల్పించాలి

- అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి వినతి పత్రం

**టీ మీడియా,ఆగస్టు 1,పెద్దపల్లి :**



ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని,జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీ డబ్ల్యూ జె ఎఫ్ ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు అన్నారు.గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీ డబ్ల్యూ జె ఎఫ్ )జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వేరు వేరుగా వినతి పత్రాలు అందించారు.ఈ సందర్భంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ కుమార్,సుంకే మహేష్ లు మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని అన్నారు.వచ్చిరాని జీతాలతో జీవితాన్ని నెట్టుకొస్తున్న పరిస్థితుల్లో పిల్లల ఫీజులు,పుస్తకాలు, బట్టలు,ఆరోగ్య, సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక సమస్యలను మరింత భారం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ అందించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు ఫణి సుదర్శన్,మారం తిరుపతిరెడ్డి,షాబీర్ పాషా, సబ్బు సతీష్,చంద్రమౌళి లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి....

# హృదయ విదారకంగా వయనాడ్ విలయం

**టీ మీడియా,ఆగస్టు 1,కేరళ:**
వయనాడ్ విలయం.. హృదయ విదారకంగా మారింది.కళ్లు మూసి తెరిచేంతలో దారుణమైన ప్రకృతి బీభత్సం.. కళ్లముందే కొట్టుకుపోయిన వందలాది కుటుంబాలు.. నదిలో తేలుతున్న మృతదేహాలు.. ఎటు చూసినా హృదయ విదారక దృశ్యాలు. కేరళలో అంతులేని విషాదానికి ఇవి ఆనవాళ్లు. దేవభూమిగా పిలిచే గడ్డపై మరణమృదంగం మోగింది. ఏటా భారీ వర్షాలు మామూలే అయినా.. ఇలా కొండచరియలు విరిగిపడి వందలాదిమంది సజీవసమాధి కావడం.. కనీసం చివరి చూపుకైనా నోచుకోలేని పరిస్థితులు ఉండడం.. పగవాడికి కూడా రాకూడని పరిస్థితి ఇది. పశ్చిమకనుమల్లో జలప్రళయానికి అసలు కారణాలేమిటి?అర్ధరాత్రి వేళ ఆదమరిచి నిద్రపోతున్న వారి ఇళ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ దెబ్బకు ఆ ప్రాంతంలో ఉన్న ఇళ్లు నేలమట్టమవ్వడం.. వాటి కింద వందలాదిమంది ఇరుక్కుపోవడం.. ఎటూ కదలలేక.. ప్రాణాలు కాపాడుకోలేక మృతి చెందిన సంఘటనలు కన్నీరు పెట్టిస్తాయి. కేరళలో ఆ విలయం అర్ధరాత్రితో ఆగలేదు. తెల్లవారుజామున మళ్లీ మరోసారి బీభత్సం సృష్టించింది. దీని దెబ్బకు సహాయశిబిరంతోపాటు అక్కడున్న ఇళ్లు, షాపులు అన్నీ ధ్వంసమయ్యాయి. దేవభూమిలో.. వయనాడ్ జిల్లాలో కొన్ని గ్రామాల్లో టీ, కాఫీ తోటల్లో పనిచేయడానికి అసోంతోపాటు పశ్చిమబెంగాల్ నుంచి వలస కూలీలు వస్తుంటారు. వారిలో 600 మంది ఆచూకీ కూడా కనుక్కోలేని పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. చురాల్‌మలైలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. మృతుల సంఖ్య గంట గంటకూ పెరుగుతోంది. వర్షం, వరదలు తగ్గుముఖం పట్టడంతో.. బురదను తొలగించే పనులు ప్రారంభం అయ్యాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్.. సహాయక చర్యల్లో తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఒకవైపు గాయాలైన వారిని ఆస్పత్రులకు తరలించడంతో పాటు.. మరోవైపు రాళ్లు, బురదలో కూరుకుపోయిన చనిపోయిన వారి మృతదేహాలు బయటకు తీస్తున్నారు. బురదలో కూరుకుపోవడంతో.. అవి ఎవరివన్నది గుర్తించడం కష్టంగా మారింది. దీంతో ఆస్పత్రుల్లో ప్రత్యేక ఫ్రీజర్లు ఏర్పాటు చేశారువరదలు, కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో.. 2 ఊళ్లు అత్యంత దారుణంగా దెబ్బతిన్నాయి. చూరాల్‌మలై, ముండక్కాయ్ గ్రామాలపైనే ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. చూరాల్‌మలై ఈ విలయానికి దారుణంగా దెబ్బతింది. సగం ఇళ్లు కొట్టుకుపోయాయి. మిగతా ఇళ్లు బురదలో కూరుకుపోయాయి. 400 ఇళ్లుంటే అందులో సగం ఆనవాళ్లు కోల్పోయాయి. ఆర్మీ అధికారుల విడుదల చేసిన డ్రోన్ ఫుటేజీలో.. ఈ విషయం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ అంతా చురాల్‌మలైలోనే కొనసాగుతోంది. ఇక్కడి నుంచి 100 అడుగుల పైన ముండక్కై గ్రామం ఉంది. ఇక్కడికి వెళ్లేందుకు.. అన్ని దారులు క్లోజ్ అయ్యాయి. దీంతో కృత్రిమ వంతెనను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నారు ఆర్మీ అధికారులు. భారీ ఇనుపరాడ్లతో.. వంతెన నిర్మాణం సాగుతోంది. ఇది పూర్తయితేనే.. ముండక్కై వెళ్ళే వీలుంది. అక్కడికి వెళ్తేనే ఎంతమంది మిస్సయ్యారు. ఎంతమంది చనిపోయారు అన్న క్లారిటీ వస్తుంది. ముండక్కై చుట్టూ బురద చుట్టేయడంతో.. మృతుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉందంటున్నారు స్థానిక అధికారులు.ఎగువ నుంచి కొండచరియలు, బురద విరుచుకుపడిన చోట పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. కొండ ప్రాంతాల నుంచి.. ఒక్కసారిగా వచ్చిన వరద ఊళ్లను ముంచేసింది. వయనాడ్‌లోని కొండ ప్రాంతాల్లో టీఎస్టేట్‌లు భారీగా ఉన్నాయి. ఇక్కడే పనిచేస్తూ, నివాసముంటున్న వాళ్లలో చాలామంది ఆచూకీ ఇప్పటికీ తెలియడం లేదు. హెలికాప్టర్ల సాయంతో ప్రస్తుతం అక్కడ సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడ్డ వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వందలాది వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇక్కడ తలదాచుకుంటున్న వారి కుటుంబాల్లో చాలామంది ఆచూకి ఇప్పటికీ తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. వయనాడ్‌లోని పలు గ్రామాల యువకులు వాలంటీర్లుగా వరద బాధితులకు సహాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు. బాధితులకు కావాల్సిన ఆహారం తదితర ఏర్పాట్లు చూస్తున్నారు.

**అధిక జనాభా, గృహ సాంద్రత ప్రధాన కారణం**

అత్యధిక జనాభా, గృహ సాంద్రత కారణంగా పశ్చిమకనుమలలో ముఖ్యంగా కేరళ వంటి ప్రాంతాల్లోని నివాసులు అధికంగా కొండచరియలు విరిగిపడే విపత్తును ఎదుర్కొంటారని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఓ నివేదికలో పేర్కొంది. హిమాలయాల్లో కంటే తక్కువ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలు ఉన్నప్పటికీ పశ్చిమకనుమలలో నివసించే ప్రజలకు ముప్పు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. అలాగే పశ్చిమ కనుమల్లోని కొండచరియలు నిటారుగా ఉండటంతో పాటు, ప్రధానంగా వాలులోని మట్టిదిబ్బల ద్వారా నియంత్రించబడతాయని నివేదిక పేర్కొంది.కీలకమైన సామాజిక– ఆర్థిక పరిమితుల ఆధారంగా ఇస్రో గతేడాది కొండచరియలు విరిగిపడే ప్రదేశాలకు సంబంధించిన జాతీయ స్థాయి డేటాబేస్‌ను రూపొందించింది. ఈ జాబితాలో కేరళలోని వయనాడ్ ఐదవ స్థానంలో నిలిచింది. వయనాడ్‌లో మంగళవారం కొండచరియలు విరిగిపడటంతో సుమారు 200 మందికి పైగా మరణించిన సంగతి తెలిసిందే. ఇటువంటివి కేరళలో పలు ప్రాంతాలు ఉన్నట్లు ఇస్రో తన నివేదికలో పేర్కొంది.17 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 147 జిల్లాల్లో వయనాడ్ 13 స్థానంలో ఉండగా, త్రిస్సూర్, పాలక్కాడ్‌బీ మలప్పురం, కోజికోడ్‌లు వరుసగా మూడు, ఐదు, ఏడు, పదవ స్థానాల్లో ఉన్నట్లు ఇస్రో పేర్కొంది. కేరళలోని ఇతర జిల్లాలైన కన్నూర్ (26), తిరువనంతపురం (28), పథనంతిట్ట (33), కాసరగోడ్ (44), కొల్లం (48), అలప్పుజ (138) స్థానాల్లో వున్నాయి.కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న పశ్చిమ కనుమలు, హిమాలయ ప్రాంతాలను పరిశీలించి%శొ% ఇస్రో కేంద్రాలలో ఒకటైన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ "ల్యాండ్‌స్లైడ్ అట్లాస్ ఆఫ్ ఇండియా" ను విడుదల చేసింది. దీనిలో ఉత్తరాంచల్‌లోని రుద్రప్రయాగ మొదటిస్థానంలో నిలిచింది.

**విపత్తు అనంతరం ఐఎండి హెచ్చరిక**

వయనాడ్ విపత్తుపై వారం రోజుల ముందుగానే కేరళను హెచ్చరించామంటూ బుధవారం పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే భారత వాతావరణ శాఖ (ఐఎండి) ప్రచురణతో అమిత్‌షా వ్యాఖ్యలు ఎంత ఖచ్చితమైనవో తెలుస్తోంది. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన తర్వాత మధ్యాహ్నం 1.10 గంటలకు జులై 30న రెడ్ అలర్ట్ జారీ చేస్తున్నట్లు ఐఎండి పత్రికా ప్రకటన విడుదల చేసింది. జులై 31, ఆగస్టు 1వ తేదీలలో కేరళ, పుదుచ్చేరి ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. వయనాడ్ విపత్తుపై కేరళకు ఆర్థిక సాయం ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

మొదటి పేజీ తరువాయి....

## కృష్ణానదికి జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు

చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు.ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం ఆలయంలోకి తీసుకువెళ్లిన అర్చకులు ప్రథమంగా రత్నగర్భ గణపతికి పూజ చేయించారు. అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం బయట%శొ% ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాదాపు రూ.12 కోట్ల ఖర్చుతో స్వామి అమ్మవార్లకు బహుకరించిన బంగారు రథాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, డిఐజీ కే ప్రవీణ్ కుమార్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆలయ ఈఓ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు

**టీ మీడియా, ఆగష్టు 01, మహానంది:**
మహానంది క్షేత్రంలో ఆషాడ మాసం బహుళ త్రయోదశి సందర్భంగా గురువారం ప్రదోషకాలంలో నందీశ్వరునికి విశేష ద్రవ్యాలతో అభిషేకాన్ని ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో వేద పండితులునిర్వహించారు.ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనంతో, పంచద్రవ్య పూజ,పీఠార్చన, విశేష ద్రవ్యములతో అభిషేకం, అనంతరం పూజ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ ఆమోదిస్తూ సుప్రీంకోర్టు తీర్పు హర్షం

**సంబరాలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు...**

**టీ మీడియా, ఆగష్టు 1, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును వెలువరించడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో, ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏళ్ల సుదీర్ఘమైనటువంటి, శాంతియుత పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసిందన్నారు.మాదిగ, మాదిగ ఉపకులాలకు చెందిన 59 కులాలకు ఎస్సీ రిజర్వేషన్ సమపాళ్లల్లో అంది అన్ని వర్గాల అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగ, మాదిగ ఉపకులాలు 59 తెగలవారు హర్షం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. ఎమ్మార్పీఎస్ కు అండగా నిలబడ్డ అన్నివర్గాల పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి, రఘునందన్ రావు, ఈటల రాజేందర్ ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తారని, ముఖ్యమంత్రి
చంద్రబాబు నాయుడు వల్లే మాకు న్యాయం జరిగిందని గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని, తీర్పు ఏడుగురు జడ్జిలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించిందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును పేదవర్గాలకు అండగా నిలబడడం కోసం ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటసుబ్బయ్య, మధు, సర్వయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పింఛన్ల పండగ కార్యక్రమం

**టీ. మీడియా, న్యూస్ ఆగస్ట్ 1,పెద్ద దోర్నాల :**
పెద్ద దోర్నాల మండలంలోని.చిన్న దోర్నాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న య ర్ర గొ ం డ పా లె ం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈసందర్భంగా మాట్లాడుతూ.ఇచ్చిన మాటలు ప్రకారం సీఎం చంద్రబాబు పెంచిన పింఛన్లను అందజేస్తున్నామని తెలిపారు. పింఛన్ దారులకు స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ లను అందజేశారు... కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జి. సునీత. జి పెద్ద ఎల్లారెడ్డి. జి శ్రీనివాసరెడ్డి. జి వెంకటేశ్వర్ రెడ్డి. ఎం చిన్న ఆవులయ్య..టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు..



## సుప్రీం కోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేసిన ఎరిక్షన్ బాబు

**టీ మీడియా ,ఆగస్టు 1,పెద్ద దోర్నాల :**దోర్నాల పట్టణంలోని నటరాజ్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం ధర్మాసనం తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధన్యవాద సభలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ. అట్టడుగు వర్గాల పట్ల సామాజిక న్యాయం గెలవాలి అనేదే తెలుగుదేశం సిద్ధాంతమని, మా నాయకుడు మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎన్నో ఏళ్ల పోరాట ఫలితం ఈరోజు వచ్చిందని. అందుకుగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, చంద్రబాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మందకృష్ణ మాదిగ .నరేంద్ర మోడీ , చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగ జాతి ఆర్థికంగా, సామాజికంగా వారి జీవితాల్లో వెలుగులు రావాలని కోరారు. అనంతరం కేకు కట్ చేసిసంబరాలు జరుపుకున్నారు.అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి మాజీ జెడ్పిటిసి జెడ్డా రవి. మాజీ జెడ్పిటిసి.జెడ్డా లక్ష్మయ్య. పి.చిన్న వెంకటేశ్వర్లు సంటి. కటికల దానం. ఎలకపాటి చెంచయ్య., జనసేన, మండల కన్వీనర్. కేతి. మురళి . టిడిపి జనసేన.బీజేపీ నాయకులు పాల్గొన్నారు.






మొదటి పేజీ తరువాయి....

# కొత్త రేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్

రెడ్డి అసెంబ్లీలో 2 రోజుల క్రితం ప్రకటించారు. ఈ మేరకు రేషన్ కార్డుల జారీకి అర్హతలు, విధి విధానాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. ఈ మేరకు విధివిధానాల ఖరారుకు కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటుకు ఆమోదముంద్ర వేసింది కేబినెట్. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు విడివిడిగా ఇవ్వాలని నిర్ణయించింది.అలాగే, స్కిల్ యూనివర్సిటీ, రేషన్ కార్డులు, జాబ్ క్యాలెండర్, రైతు భరోసా విధివిధానాలపై చర్చించింది. పంచాయతీరాజ్ చట్ట సవరణ, %===% పరిధిలోని పంచాయతీలను కార్పొరేషన్లలో విలీనం చేయడంపై చర్చించి కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉంటారు. ఇక.. క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు ఆర్థిక సాయంతోపాటు గ్రూప్–1 ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది.ఇక ధరణి స్థానంలో కొత్తగా భూమాత పేరుతో సేవలు అందుబాటులోకి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు రూ.437 కోట్లను కేటాయిస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇంకా జాబ్ కేలండర్ ను సైతం ఆమోదించింది. ప్రకృతి విపత్తుతో విలవిలలాడిన వాయనాడ్ ప్రాంతానికి అండగా ఉండాలని కేబినెట్ నిర్ణయించింది. మృతులకు సంతాపం తెలిపిన తెలంగాణ కేబినెట్, అక్కడి బాధితులకు సాయం చేయాలని నిర్ణయించింది. కేబినెట్ భేటీకి సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.కేరళలో వయనాడ్ లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చింది.నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్ ను కేబినేట్ ఆమోదించింది. అసెంబ్లీలో చర్చకు పెడుతుంది.
రేషన్ కార్డుల జారీతోపాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్ తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినేట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవిన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.
క్రీడాకారులు ఈషా సింగ్, నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ కు హైదరాబాద్ లో 600 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నిఖత్ జరీన్ కు, సిరాజ్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది.ఇటీవల విధి నిర్వహణలో మరణించిన ఇంటెలిజెన్స్ డీజీ రాజీవ్ రతన్ కుమారుడు హరి రతన్ కు మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినేట్ తీర్మానించింది. అలాగే, విధి నిర్వహణలో చనిపోయిన అడిషనల్ డీజీ పి.మురళి కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి, ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం తీసుకుంది.ఇటీవల రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వానికి తిరిగి పంపించిన ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి కేబినేట్ చర్చించింది. తిరిగి ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపించాలని నిర్ణయం తీసుకుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను మరోసారి ఖరారు చేసింది కేబినెట్. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీ ఖాన్ పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది.నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించింది. ఇండస్ట్రీస్ మినిస్టర్ శ్రీధర్ బాబు అధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలు అప్పగించింది.మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్ పేట చెర్వు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్ లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలతో చెర్వులు నింపి, మిగతా నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించారు.

## ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ సబబే : సుప్రీం తీర్పు

కలిపి సీజేఐ ఒక తీర్పు రాశారు. మిగిలిన నలుగురు ఇదే వైఖరితో నాలుగు తీర్పులు విడివిడిగా ఇచ్చారు. వీరిలో ఒకరైన జస్టిస్ బీఆర్ గవై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల్లో క్రీమీ లేయర్?ను గుర్తించి, వారిని రిజర్వేషన్ పరిధి నుంచి తప్పించాలని సూచించారు. జస్టిస్ బేలా త్రివేది మాత్రం ఉపవర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. మెజారిటీ తీర్పుతో తాను విభేదిస్తున్నానని, రాజ్యాంగంలోని 341వ అధికరణ కింద నోటిఫై చేసిన ఎస్సీ జాబితాను మార్చే అధికారం రాష్ట్రాలకు లేదని ఆమె అభిప్రాయపడ్డారు.

**కేంద్రం వాదన**

ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని ఫిబ్రవరిలో సుప్రీంకోర్టుకు తెలిపింది.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గీకరణతో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అభిప్రాయపడింది. అప్పుడే ప్రభుత్వాలు సరైన పథకాలు రూపొందించగలవని తెలిపింది. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే కల ఉపవర్గీకరణతో సాకారం అవుతుందని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు తీసుకురావడం వెనుకున్న లక్ష్యం చేరుకోవాలంటే కోటా హేతుబద్ధీకరణ చాలా ముఖ్యమని వివరించారు.

**పంజాబ్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ వరకూ..**

వాల్మీకీలు, మఝూబీ సిక్కులకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పంజాబ్ ప్రభుత్వం తెచ్చిన నిబంధనను 2010 లో పంజాబ్, హరియాణా హైకోర్టు కొట్టివేసింది. అయితే ఈ తీర్పును సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఎస్సీ కోటాలో ఉప వర్గీకరణలు రాజ్యాంగంలోని 14వ అధికరణకు విరుద్ధమని 2004లో 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును ఆధారంగా చేసుకుని పంజాబ్ సర్కారు నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అయితే, హైకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 2011లో పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2020లో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టింది. దీనిపై పునఃసమీక్ష కోసం ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి కేసును బదిలీ చేసింది. ఇప్పుడు ఉపవర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

**సప్త సభ్యుల విచారణ..**

ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేస్తూ సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం నిర్ణయించింది. పంజాబ్ ప్రభుత్వం ఇప్పటికే ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. పంజాబ్ గవర్నమెంట్ వేసిన పిటిషన్‌ను ప్రధాన పిటిషన్‌గా స్వీకరిస్తూ సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా దాఖలైన పలు పిటిషన్లను కూడా విచారించింది. అయితే.. వర్గీకరణపై దాఖలైన అన్ని పిటిషన్లను పంజాబ్ పిటిషన్‌కు న్యాయస్థానం జత చేసి విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లలో ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణకు రాష్ట్ర మంత్రి దామోదర రాజ నరసింహ హాజరయ్యారు.

**అసెంబ్లీలు ఆలోచించాలి**

విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని ప్రశ్నలను సంధించింది. అసమానతలను తొలగింపునకు ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ధర్మాసనం ప్రశ్నించింది. వర్గీకరణకు రాష్ట్ర శాసనసభలు సిద్ధంగా ఉన్నాయా అంటూ వివరణ కోరింది. ఈ కేసు విచారణలో భాగంగా అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను రాజ్యాంగ ధర్మాసనం తెలుసుకోనుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు.

**ఇరవై ఏళ్ల కిందటే .. సవరణకు నాంది**

2004లో చంద్రబాబు సర్కారు కల్పించిన వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. అయితే వర్గీకరణకు రాజ్యాంగ సవరణ చేయాలని ఉషా మెహ్రా కమిషన్ స్పష్టం చేసింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులను ఇచ్చింది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని కేంద్రం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులను ఇచ్చింది. ఈ కమిటీలో కేంద్ర హోంశాఖ, గిరిజన, న్యాయశాఖ, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులు ఉన్నారు. ఈ విషయాలను అన్నింటిని పరిగణలోకి తీసుకున్న సీజేఐ నేతృత్వంలోని ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం విచారణను చేపట్టి ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. తెలంగాణ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేర్చారు.

**ఇది 30 ఏళ్ల పోరాట ఫలితం : మంద కృష్ణ మాదిగ**

సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ఎదుటే ఆయన కంటనీరు పెట్టుకున్నారు. 'మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించింది. ఈ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకున్నారు. అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు. వర్గీకరణ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నాం. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుంది. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యం. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. రీ–నోటిఫికేషన్లు ఇవ్వాలి' అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మందకృష్ణ మాదిగ కోరారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని మరోసారి గుర్తు చేశారు. త్వరలో విజయోత్సవ సభ నిర్వహిస్తాం అని మందా కృష్ణ మాదిగ అన్నారు.

## అక్కాతమ్ముడు అంటూ అధికార

### ప్రతిపక్ష నేతల ఫైర్ వార్.. రెండో రోజు అదే సీన్

**టీ మీడియా ,ఆగస్టు 1,హైదరాబాద్ బ్యూరో :** అక్కాతమ్ముళ్ల పంచాయితీ.. నెక్స్ట్ లెవెల్‌కి వెళ్లింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకాస్త దూకుడు పెంచారు. అక్కలకు గౌరవం ఇస్తున్నానంటూనే.. కౌంటర్లు కూడా గట్టిగా వేశారు. కేవలం సబితను మాత్రమే టార్గెట్ చేయలేదు. మొత్తం బీఆర్ఎస్ సభ్యులపై విరుచుకుపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి.అక్కాతమ్ముడు అంటూ అధికార ప్రతిపక్ష నేతల ఫైర్ వార్.. తెలంగాణ అసెంబ్లీలో మరో రోజు కంటిన్యూ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ తమ్ముని నమ్ముకున్నారు.. అక్కలు మంత్రులు అయ్యారు. ఆ అన్నలను నమ్ముకున్నారు.. ఓ చెల్లెలు జైలుకెళ్లారు. సింపుల్‌గా చెప్పాలంటే.. గురువారం సభలోని సారాంశం ఇదీ. రెండ్రోజులుగా జరుగుతోంది అక్కాతమ్ముళ్ల మధ్య మాటయ యుద్ధం. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి.. ఇద్దరూ బయటి వ్యక్తులు కాదు. ఒక కుటుంబ సభ్యులే. అందుకే కాబోలు అంతలా రగులుతోంది. ఇంటి పోరు ఇంతింత కాదయా అని ఆనాడు వేమన అన్నది కూడా ఇందుకేనేమో. ప్రతిపక్షం క్షమాపణ డిమాండ్ చేయడమేమో గానీ.. మరోసారి ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. కాకపోతే.. ఈసారి ఫస్ట్ టార్గెట్ సబిత ఇంద్రారెడ్డి కాదు. బీఆర్ఎస్ సభ్యులపై. ఆడబిడ్డలను అడ్డంపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో రాజకీయాలు చేస్తున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు.బీఆర్ఎస్ సభ్యులపై విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్‌రెడ్డి.. మెల్లగా మరోసారి 'అక్కలపై' టాపిక్ తీసుకొచ్చారు. బుధవారం సభలో తనలోని ఆవేదనను ఒక పార్ట్ వరకే చెప్పుకున్నట్టున్నారు ముఖ్యమంత్రి. గురువారం నాడు సెకండ్ పార్ట్‌కు తెరతీశారు. మాజీ మంత్రులు సబితను గాని, సునీత లక్ష్మారెడ్డిని గానీ.. ఇప్పటికీ సొంత అక్కలుగానే భావిస్తున్నానంటూనే కౌంటర్లు వేశారు. ఇక్కడే.. అసలైన డైలాగ్‌కు తెరలేచింది. ఈ తమ్ముడిని నమ్ముకున్నందుకు మంత్రులయ్యారు, ఆ అన్నలను నమ్ముకున్నందుకు ఏమయ్యారో చూస్తున్నారంటూ ఘాటుగానే సమాధానం ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.అంతకుముందు బుధవారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ వీడడాన్ని తప్పు పట్టారు. సబితా ఇంద్రారెడ్డి గత హయాంలో కాంగ్రెస్ వదిలి %దీ=రా% లో చేరడం వల్ల తను సీఎల్పీ కాలేకపోయానని అసెంబ్లీలోనే చెప్పారు. అక్కడితో ఆగకుండా ఇంకా ఏ మొహం పెట్టుకొని అసెంబ్లీకి వచ్చావు అని సబితను అనడంతో ప్రతిపక్షం భగ్గుమంది. వెంటనే నిరసన చేపట్టింది. భట్టి క్షమాపణ చెప్పాలని పట్టుబట్టింది. అంతలో సభలోకి వచ్చిన సీఎం.. ఇదే విషయాన్ని కంటిన్యూ చేస్తూ తాను కాంగ్రెస్ లోకి వెళ్లడానికి సబితా ఇంద్రారెడ్డి కారణమని, తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొచ్చి ఎంపీగా నామినేషన్ వేసే సమయానికి ఆమె బీఆర్ఎస్‌లోకి వెళ్లారని కామెంట్ చేశారు. అంతేకాకుండా సభలోనే ఉన్న సునీత లక్ష్మారెడ్డి పేరు ప్రస్తావిస్తూ సునీత ప్రచారానికి వెళ్తే కేసులు కూడా అయ్యాయని.. కానీ తన ప్రచారం సమయానికి ఆమె గులాబీ కండువా కప్పుకుందని అన్నారు. అక్కలను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్ అంటూ సీఎం చేసిన కామెంట్స్ మరోసారి వివాదాస్పదంగా మరాయి.దీనిపై నిన్న సభ ముగిసే వరకు సభలోనే నిరసన తెలియజేశారు ప్రతిపక్ష సభ్యులు.ఇక గురువారం ఉదయం కూడా సబితా ఇంద్రారెడ్డికి మైక్ ఇవ్వాలని వాయిదా తీర్మానం ఇచ్చారు. మరోవైపు ఎంఐఎం కూడా సబితకు మాట్లాడే అవకాశం కల్పించాలని స్పీకర్‌ను కోరింది. దీంతో పోడియం వద్ద నిరసన చేపట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. ఆ తర్వాత ముఖ్యమంత్రి చాంబర్ ముందుకు వచ్చి బైఠాయించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తుండడంతో మార్షల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అందరినీ అరెస్ట్ చేసి తెలంగాణ భవన్ లో వదిలిపెట్టారు. అసెంబ్లీ ముగిసే వరకు వరకు అసెంబ్లీలోనే ఉండి పోడియం ముందు నాలుగున్నర గంటలు నిల్చోని నిరసన తెలియజేశారు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు. అయినా స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వలేదు.ఇక ఉదయం నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కూడా జరిగాయి.అక్క వాళ్ళనే మంచి జరిగిందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ ఆడపడుచులను కించపరిచిన భట్టి అందుకు క్షమాపణ చెప్పాల్సిందే అంటూ డిమాండ్ చేశారు. ఇక శుక్రవారం కూడా బీఆర్ఎస్ ఇదే అంశంపై అసెంబ్లీలో నిరసన కంటిన్యూ చేయాలని భావిస్తుందట. అవసరమైతే మరోసారి వాయిదా తీర్మానం ఇచ్చి.. సభను స్తంభించేలా ఆందోళన చేయాలని ప్లాన్ చేస్తుందట.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**పాల్గొన్న విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ,**

**టీ మీడియా ,ఆగస్ట్ 1 ,పెద్ద దోర్నాల :**పెద్ద దోర్నాల గ్రామంలోని కొత్త మసీదు వద్ద ఏర్పాటుచేసిన సభలో విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి.రవికుమార్. మాట్లాడుతూ. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు. ఇచ్చిన మాట ప్రకారం 3000పించి 4000 రూపాయలు ఒకటో తేదీని ఇస్తామని చెప్పి ఆ మాట ప్రకారమే ఈరోజు 4000 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడాలని వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలని ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్టు వితంతు. వృద్ధాప్య. దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లు లుపెంచినట్లు. ఈ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మాటను నిలబెట్టుకున్నారని మంత్రి పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ నుంచి వాలంటీర్ల కంటే స్పీడుగా అధికారులు.సచివాలయ సిబ్బంది చేస్తున్నారని. అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా రికార్డస్థాయిలో గతంలో కూటమి ప్రభుత్వం పెంచల పంపిణీ చేయడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇళ్ల వద్దే సచివాలయం సిబ్బంది పింఛన్లు మొత్తం అందించేలా ఏర్పాటు చేసింది.విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి. రవికుమార్ కి చెంచు గిరిజన తరఫున మంతయ్య ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగిందని. 42 చెంచుగూడెంలలో విద్యుత్ లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రిగా దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి రెండు నెలలు అధికారులతో మాట్లాడి చెంచుగూడెంలలో సోలార్ సిస్టం గాని .విద్యుత్ లైన్ గాని త్వరలోనే పూర్తి చేపిస్తామని తెలిపారు. అనంతరం స్వయంగా మంత్రి ఇంటి దగ్గరికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. మంత్రి వెంట గూడూరిఎరిక్షన్ బాబుమార్కాపురం డివిజన్ సబ్ కలెక్టర్ రాహుల్ మీనా. స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు. డి ఎల్. డి .ఓ. సాయికుమార్. ఎండిఓ . నాసర్ రెడ్డి. తెలుగుదేశం మండల మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి . బట్టు సుధాకర్ రెడ్డి. అంబటి వీరారెడ్డి. రావికింది సుబ్బరత్నం. లాయర్ కాశయ్య. దొడ్డ శేషాద్రి. జనసేన కన్వీనర్ కేతి. మురళి.వెలుగు ఏపిఎం . దర్శనం పోలయ్య. సెక్రెటరీ మోహన్ రావు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

